మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 226 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు - గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు

తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు 8లో..

## దక్షిణాదిపై కుట్ర

- పటేల్ విగ్రహంలా హైదరాబాద్‌లో గాంధీ విగ్రహం
- మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్ అభివృద్ధి
- హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- అడ్డుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ
- సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరపున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు.కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## వాయి కాలుష్యం పెరుగుతోంది..జాగ్రత్త!

### - అన్ని రాష్ట్రాలకు కేంద్రం కీలక సూచనలు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగలబెట్టడానికి తోడు.. పొగ మంచు రాజధాని ప్రాంతాన్ని కమ్మేయడంతో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోంది. రాజధానిలో మాత్రమే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. శీతాకాలం, పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది. వాయు కాలుష్యం తీవ్రతరం అవుతోందని.. ఇది అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో వాకింగ్‌కు వెళ్లడం, ఆటలు ఆడటం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలిపింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా పంట వ్యర్థాలను తగలపెట్టడం, పండగ సమయంలో బాణాసంచా కాల్చడం వంటివి తగ్గిచడం అతిముఖ్యమైన చర్యలుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రభుత్వ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి నాణ్యతను పర్యవేక్షించాలని సూచించింది. శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాలుష్యానికి దూరంగా ఉండాలని.. అలాంటివారు బహిరంగ ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని పేర్కొంది. 'వాతావరణ మార్పు మానవులపై ప్రభావం' జాతీయ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

## యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు

### - జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో ఢిల్లీలో భేటీలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఉక్రెయిన్, పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళన కరంగా ఉన్నాయని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఆయా ప్రాంతాల్లో శాంతి స్థాపన దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.భారత్– జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్' చర్చల్లో భాగంగా భారత్ పర్యటనకు వచ్చిన జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్‌తో ఢిల్లీలో భేటీ సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్– రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం దిశగా భారత్ చొరవ చూపాలని ఒలాఫ్ విజ్ఞప్తి చేశారు." ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళన కరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్య సమితి భద్రతామండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో స్కోల్జ్ కూడా ఏకీభవించారు.అంతకుముందు ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ సదస్సును ప్రారంభించిన మోదీ.. ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని, రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను ప్రధాని మోదీ స్వాగతించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## వచ్చే నెలాఖరులోగా స్పోర్ట్స్ పాలసీ

### - దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలి - స్పోర్ట్ యూనివర్సిటీ బిల్లు సత్వరమే రూపొందించాలి
### - వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా చర్యలు - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్ర క్రీడా విధానానికి (స్పోర్ట్స్ పాలసీ) సంబంధించిన తుది ముసాయిదా (ఫైనల్ డ్రాఫ్ట్)ను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మనం రూపొందించే పాలసీ దేశంలోనే అత్యుత్తమ పాలసీగా ఉండాలని, అందుకు విస్తృత అధ్యయనం, నిపుణులు, క్రీడాకారులతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అందుబాటులో ఉన్న క్రీడా వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, ఇప్పటికే ఉన్న స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లు సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మిగతా 4లో..

## పత్తి రైతులకు వాట్సప్ సేవలు


### - ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వం
### - అమ్మకం, కొనుగోళ్లకు సంబంధించి వివరాలు అందుబాటులో ఉంటాయి :మంత్రి తుమ్మల



హైదరాబాద్(జనంసాక్షి): పత్తి రైతుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం వాట్సప్ సేవలను ప్రారంభించింది. వాట్సప్ నంబర్ 8897281111 ద్వారా పత్తి అమ్మకం, కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను అందించేందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సిద్ధమైంది.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పత్తి పంట క్రయవిక్రయాల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని ఈ సేవలను ప్రారంభించింది. పత్తి కొనుగోళ్లు, అమ్మకం, అర్హత, తదితర వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లలో వేచి ఉండే సమయం వంటి వివరాలను రైతులు తమ ఇంటి వద్దనే ఉండి ఈ నంబరు ద్వారా తెలుసుకోవచ్చని మంత్రి తెలిపారు. రైతులందరూ మార్కెటింగ్ శాఖ తీసుకొచ్చిన ఈ వాట్సప్ యాప్‌ను ఉపయోగించి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పత్తిని విక్రయించుకోవాలని రైతులను కోరారు. అలాగే, రైతులకు ఎటువంటి ఫిర్యాదులున్నా వాట్సప్ ద్వారా సమాచారమిస్తే.. మార్కెటింగ్ శాఖ సత్వరమే చర్యలు తీసుకుంటుందని మంత్రి తుమ్మల తెలిపారు.

## బెటాలియన్ కానిస్టేబుళ్ల సెలవుల రద్దుపై వెనక్కి..

### - తాత్కాలికంగా నిలిపివేస్తూ పోలీసు శాఖ నిర్ణయం




హైదరాబాద్, (ప్రజా మంటలు): :బెటాలియన్ కానిస్టేబుళ్ల సెలవుల రద్దు నిర్ణయాన్ని పోలీసు శాఖ తాత్కాలికంగా వాయిదా వేసింది. కానిస్టేబుళ్ల కుటుంబసభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.ఒకే పోలీసు విధానం ఉండాలని.. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో ఉన్న విధానాన్ని అమలు చేయాలని కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు వివిధ ప్రాంతాల్లో రెండ్రోజులుగా ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళన చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.తమ భర్తలతో పోలీసు విధులు కాకుండా కూలి పనులు చేయిస్తున్నారని కుటుంబసభ్యులు ప్రధానంగా ఆరోపణలు చేశారు. పోలీసు విధులకు, వాళ్లు చేస్తున్న పనికి సంబంధం లేదని, పండగలకు కూడా ఇంటికి రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సెలవులు రద్దు చేస్తూ గతంలో జారీ చేసిన ఆదేశాలను పోలీసు శాఖ తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొంది. ఈ అంశంపై కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులతో చర్చించాలని నిర్ణయించింది.




## పెన్షనర్లకు శుభవార్త

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): 80 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు కారుణ్య భత్యం అని పిలువబడే అదనపు పెన్షన్‌కు అర్హత పొందుతారని పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ ఇటీవల ప్రకటించింది. 80 ఏళ్లు నిండిన కేంద్ర ప్రభుత్వ సివిల్ సర్వీస్ పదవీ విరమణ పొందిన వారికి ఈ అనుబంధ ప్రయోజనాలను పొందేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. తాజాగా విడుదల చేసిన మిగతా 2లో..

## ప్రజా నాడి



## భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

### సరిహద్దు వెంబడి బలగాల ఉపసంహరణ
### వెనక్కి వెళుతున్న ఇరు దేశాల బలగాలు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): భారత్, చైనాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇటీవల ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఇది చర్చలకు ఉన్న బలమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ తాజాగా మొదలైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలకప్రాంతాలైన మిగతా 2లో..

## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

### ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు
### పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా



హైదరాబాద్, (ప్రజా మంటలు): మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, మిగతా 2లో..

## పొలీట్రిక్స్

పూనుకుంటే ఎన్నో
మేలు చేయు పనులు ,
కనపడవు కారణం
రాల్చవవి కాసులు !
స్కూళ్ళు, కాలేజీలు
ఆసుపత్రుల పని తీర్లు ,
పట్టవోయ్ ప్రభుత్వాలకు
పనికొచ్చే తీర్మార్లు !

- న్యాలకంటి నారాయణ
9346200066

మొదటి పేజీ తరువాయి

## భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి మరలుతున్నట్లు భారత రక్షణశాఖ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు ఆ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరుదేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదికి పశ్చిమదిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కివెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాంతాల్లో సరిహద్దులకు ఇరువైపులా దాదాపు 10–12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణ ప్రక్రియంతా పూర్తయిన తర్వాత మరో 4–5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరుదేశాల మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం.. 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి కొనసాగనుంది. ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సులో ఈ ఒప్పందాన్ని ఇరుదేశాల నేతలు మోదీ, జిన్‌పింగ్ ధ్రువీకరించారు. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్–చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్‌బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. కానీ ఆ సంఖ్యను వెల్లడించలేదు. చాలా నెలల తర్వాత ఐదుగురు చనిపోయినట్లు అధికారికంగా అంగీకరించింది. ఈ ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాలు ఎల్ఏసీ వెంబడి భారీస్థాయిలో బలగాలను మోహరించాయి. అప్పటినుంచి రెండుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ తర్వాత ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరుదేశాల మధ్య పలుమార్లు దౌత్య, కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. వాటి ఫలితంగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి బలగాలను ఉపసంహరించగా.. ఘర్షణల కేంద్రమైన డెమ్చోక్, డెస్పాంగ్ వద్ద మాత్రం బలగాలు కొనసాగుతూ వచ్చాయి.

## పెన్షనర్లకు శుభవార్త

మార్గదర్శకాలు ఈ అదనపు అలవెన్సుల పంపిణీ ప్రక్రియను మరింత సులభతరం చేస్తాయి.

**అదనపు పెన్షన్ క్రింది పద్ధతిలో చెల్లిస్తారు:**

80 నుండి 85 సంవత్సరాల వయస్సు: ప్రాథమిక పెన్షన్/ కారుణ్య భత్యంలో 20 శాతం

5 నుండి 90 సంవత్సరాల వయస్సు: ప్రాథమిక పెన్షన్/ కారుణ్య భత్యంలో 30 శాతం

90 నుండి 95 సంవత్సరాల వయస్సు: ప్రాథమిక పెన్షన్/ కారుణ్య భత్యంలో 40 శాతం

95 నుండి 100 సంవత్సరాల వయస్సు: ప్రాథమిక పెన్షన్/ కారుణ్య భత్యంలో 50 శాతం

100 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ: ప్రాథమిక పెన్షన్/కారుణ్య భత్యంలో 100 శాతం

**అదనపు పెన్షన్ చెల్లింపులకు అర్హతలు:**

అదనపు పెన్షన్ లేదా కారుణ్య భత్యం పెన్షనర్ నియమించబడిన వయస్సు ఉన్నావారికి నెల మొదటి రోజు నుండి ఇది వర్తిస్తుంది. ఉదాహరణకు, ఆగస్ట్ 20, 1942న జన్మించిన పెన్షనర్ ఆగస్టు 1, 2022 నుండి అదనపు 20 శాతం పెన్షన్‌కు అర్హులు అవుతారు. ఈ అదనపు పెన్షన్ చెల్లింపు పెన్షనర్‌లకు వృద్ధాప్యంతో ముడిపడి ఉన్న జీవన వ్యయాన్ని నిర్వహించడంలో సహాయపడటానికి రూపొందించారు.

## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

### ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

### పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

గూగుల్ ఎలాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు. కావాలని తనపై నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఆ వ్యాఖ్యలు టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మీడియాలో ప్రసారం అయ్యాయని, ఆ వార్తా కథనాల ద్వారా సాక్షులుగా ఉన్నవారు తీవ్ర కలత చెందారని తెలిపారు. టీవీల్లో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, డిజిజల్ మీడియాలో వచ్చిన వార్తాకథనాలకు సంబంధించిన క్లిప్పింగులను ఫిర్యాదు పత్రానికి జోడించినట్టు వివరించారు.

## భూముల ఎవరు బదిలీ చేయమని చెప్పారు?

### – ఐఏఎస్ అమోయ్‌కు ఈడీ ప్రశ్నల వర్షం

హైదరాబాద్, (ప్రజా మంటలు): సీనియర్ ఐఏఎస్ అధికారి ఆమోయ్ కుమార్ ఈడీ విచారణ మూడో రోజు ముగిసింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల బదిలీ వ్యవహారంలో అక్రమాలకు సంబంధించి ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను అధికారులు విచారించారు. శుక్రవారం ఉదయం 6గంటలకే అమోయ్ కుమార్ ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. 9 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు సుదీర్ఘంగా ప్రశ్నించారు. 42 ఎకరాల భూమి బదిలీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. విచారణలో భాగంగా అమోయ్‌ను ఈడీ అధికారులు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు తీసుకెళ్లి... తిరిగి ఈడీ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈడీకి ఫిర్యాదు చేసిన మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుఎవరి ప్రమేయంతో భూములు బదిలీ చేశారు? బదిలీ చేయమని ఎవరైనా ఆదేశించారా? తదితర కోణాల్లో అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. ఆయన వాంగ్మూలం కూడా నమోదు చేశారు. మరో వైపు తట్టి అన్నారం... మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమోయ్‌కుమార్‌పై ఈడీకి ఫిర్యాదు చేశారు. మధురానగర్‌లోని 104 ఎకరాలు భూమి ప్లాట్లు వేయగా, తాము ప్లాట్లను కొనుగోలు చేశామని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో అమోయ్‌కుమార్ తమ భూములను ధరణి వచ్చాక రికార్డుల్లో తారుమారు చేసి ఇతరులకు అప్పనంగా కట్టబెట్టారని ఆరోపించారు. గతంలో ఈ విషయమై తాము పోరాటం చేశామని, ఆందోళనలకు సైతం దిగామని తెలిపారు. ఈ విషయంలో అమోయ్‌కుమార్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఈడీకి ఫిర్యాదు చేశారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కొడిమ్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొత్తూరి సురేందర్ (47) అనారోగ్యంతో మృతి చెందగా, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొత్తూరి సురేందర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అంబేద్కర్ సంఘ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ లోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. నూకపల్లి లో డబుల్ బెడ్ రూం ఇండ్లలలో 32.36 కోట్లతో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజి, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేయాలని, అదే విధంగా అధికారులు క్యాబింగ్ చేయాలని సూచించారు. అధిక లేబర్ ను సమకూర్చుకుని డిసెంబర్ నెల వరకు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఈఈ పి.ఆర్. రెహమాన్, అశోక్ రెడ్డి హౌజింగ్, డి వై .ఈ ఈ రాజేశ్వర్,, సంబంధిత అధికారులు, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

### -కలెక్టర్ సత్య ప్రసాద్



బీర్పూర్ అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బీర్పూర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్.డి.ఓ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మండల విద్యాధికారి, ఎమ్మార్వో, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో 136.81 కోట్ల వ్యయంతో న రోళ్ళవాగు ప్రాజెక్ట్

### - సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



బీర్పూర్ అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : బీర్ పూర్ మండలంలో రోళ్ళవాగు ప్రాజెక్టు నిర్మాణ పనులను జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ తొ కలిసి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు వివరాలను, నిర్మాణ పనులను మరియు ప్రాజెక్ట్ సామర్థ్యత ను 0.250 టీఎంసీ నుండి 0.949 టీఎంసీ పెంచడం వలన మునుగు అటవీ భూములకు బదులుగా ఇచ్చే ప్రభుత్వ భూముల గురించి, అటవీ అనుమతుల ప్రక్రియ గురించి నీటి పారుదల శాఖ, అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ప్రాజెక్ట్ పూర్తి కావడానికి కావలసిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముంపుకు గురి అవుతున్న చెట్ల లెక్కి0పు పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి, నీటిపారుదల శాఖ డీఇఇ చక్రు నాయక్, ఫారెస్ట్ రేంజ్ అధికారి, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్



గొల్లపల్లి అక్టోబర్ 25 (ప్రజామంటలు) : గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజ సుమన్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు,వ్యవసాయ అధికారి ఫయోజుద్దీన్, మార్కెట్ సిబ్బంది, రైతులు,హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేసి గెలవాలి

### స్వంత అభివృద్ధి కోసమే సంజయ్ కుమార్ పార్టీ మార్పు

### ఎమ్మెల్యే డా సంజయ్ కల్వకుంట్ల, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : కాంగ్రెస్ కండువా కప్పుకొని కూడా తాను ఇంకా బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడ్డం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే డా సంజయ్ కల్వకుంట్ల, ,జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో శుక్రవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, జగిత్యాలలో రాజకీయ హత్యలు, రాజకీయ వ్యభిచారంకు ఇక్కడి నాయకులు అర్థం చెపుతున్నారని మండిపడ్డారని, కాంగ్రెస్లో చెరలేదు... భారాసకు రాజీనామా చేయలేదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అనడం చూస్తే..తాళీ కట్టలే కానీ సంసారం చేస్తున్నా అన్నట్ల ఉందని మండిపడ్డారు. సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి కి రైతు నాయకుడిగా మంచి పేరుందని, కానీ ఆయన ఇపుడు రాజకీయ హత్యల గురించి మాట్లాడుతున్నాడని విమర్శించారు.

ఈ సందర్భంగా దావ వసంతసురేష్ మాట్లాడుతూ, పూటకో మాట – రోజుకో విధానం అన్నట్టుగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వైఖరి ఉండడంతోనే ఇవ్వాళా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడ్డం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని అందుకే పార్టీలో చేరానని మాట్లాడిన ఎమ్మెల్యే , రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో పూర్తి కాలేదని,రైతు భరోసా లేకుండా పోయిందని ఇదేనా రైతు పక్షపాతి పనితీరు అని ప్రశ్నించారు. 4వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కు కేసీఆర్ నాయకత్వంలో కవితక్క , కేటీఆర్ భూమిపూజా చేసి పనులు ప్రారంభిస్తే, వాటికి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం నిమిత్తం సంజయ్ కుమార్ పార్టీ మారానని చెప్పడం బర్రెను కోని, తనుగుకు భయానా పెట్టినట్టు ఉందని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలన,సీఎం రేవంత్ రెడ్డి వైఖరి చూసి కేసీఆర్ పాలనే ఈ రాష్ట్రానికి శ్రీరామ రక్షగా భావిస్తున్నారన్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ వాలడం సంజయ్ కుమార్ నేర్చుకున్నారని, అధికార దాహంతోనే పార్టీ మారారని విమర్శించారు. ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సంజయ్ కుమార్ గారి మానసిక పరిస్థితి బాలేకుండా ఉన్నట్లు అనిపిస్తుందని అందుకే పూటకో మాట, రోజుకో విధానం అన్నట్టుగా ప్రవర్తిస్తు మాట్లాడుతున్నారన్నారు. మాట్లాడే ముందు ఆత్మ విమర్శ చేసుకొని తాను ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్న అనేది ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, ఏ ఎం సి మాజీ చైర్మన్లు శీలం ప్రియాంకప్రవీణ్,నాగేశ్వర్ రావు,పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్,కౌన్సిలర్ అవారి శివకేసరి బాబు, మాజీ ఎంపీపీ సాయి రెడ్డి,నాయకులు రిజ్వాన్,గంగాధర్ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## చిట్టీ వ్యాపారంలో నష్టం...దంపతుల అదృశ్యం..

### వారాసిగూడ పీఎస్ పరిధిలో ఘటన





సికింద్రాబాద్ అక్టోబర్ 25 (ప్రజామంటలు) : ప్రైవేట్ చిట్టీల వ్యాపారంలో నష్టం రావడంతో దంపతులు ఇద్దరు అదృశ్యమైన ఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్.ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం....బాపూజీ నగర్ కు చెందిన చిన్నా ల అమరేందర్ (53) కాచిగూడ లోని వైశ్య హాస్టల్ లో హెడ్ వార్డెన్ గా పనిచేస్తున్నాడు. అలాగే ఇంటి వద్ద చిట్ బిజినెస్ కూడ నడిపిస్తున్నాడు. అయితే ఇటీవల చిట్ బిజినెస్ లో నష్టం రావడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని కస్టమర్ల నుంచి ఒత్తిడి పెరిగింది. దాంతో ఈనెల 14 నుంచి అమరేందర్ తో పాటు భార్య సబిత (49) ఇంటి నుంచి కనిపించకుండా పోయారు. ఇప్పటి వరకు వారి ఆచూకీ లభించలేదని సోదరులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చిట్టిల బాధితులు తమ ఇంటికి వచ్చి వేదిస్తున్నారని వారు వాపోయారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ వివరించారు.

## తండ్రికి తల కొరవి పెట్టడానికి నోచుకోని కొడుకు

### సౌదీ జైల్లో ఉన్న భర్త కొరకు భార్య దిగులు

### ఎలాగైనా స్వదేశానికి రప్పించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

హైదరాబాద్ అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : ఎప్పుడో 13 ఏళ్ల క్రితం ఇల్లు విడిచి, పొట్ట అచ్చేటపట్టుకొని సౌదీ అరేబియా వెళ్ళిన ఒరుపుల కొమురయ్య ఇప్పటికీ ఇల్లు చేరలేదు. కనీసం ఉత్తరం కానీ, ఫోన్ కానీ లేదని ఆయన భార్య ఒరుపుల మల్లమ్మ తల్లడిల్లుతుంది. తన భర్త, ఏదో తప్పుడు కేసు నమోదు చేసి, అక్కడి జైల్లో వేశారని, కనీసం తండ్రి చనిపోతే, తల కొరవి పెట్టడానికి కూడా రాలేకపోయాదని, ఇప్పటికైనా సవేశానికి రప్పించాలని ఆయన భార్య మల్లమ్మ, కొడుకు నరేష్ లు, తెలంగాణ ప్రజా భవన్ లో ఎన్నారై సెల్ టీపీసీసీ కన్వీనర్ డా. షేక్ సంధ్ పాషా తో పాటు వచ్చి ఫిర్యాదు చేసింది.

ఇంటి నుండి 2011 లో వెళ్ళిన కొమురయ్య, సౌదీలో కాలు విరిగి బాధపడుతున్నట్లు తెలుస్తుందని, జైల్లో ఎందుకు వేశారో, ఏమి నేరం చేశాడో కూడా తెలియకుండా ఇక్కడ కుటుంబం అంతా ఆవేదన చెందుతున్నారని ఆమె తెలిపింది. ముసలితనంలో ఉన్న కొమురయ్య తల్లిని చూసుకోవడానికైనా అతన్ని తిరిగి రప్పించాలని ఆమె కోరుకొంటుంది.



## మంత్రి పొన్నం కు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : మూసి పునర్జీవ కార్యక్రమంలో భాగంగా దక్షిణ కొరియాలోని సియోల్ లో చేపట్టిన హాన్ నది పరీవాహక అభివృద్ధి ప్రాంతాల సందర్శన పర్యటనను ముగించుకొని నేడు హైదరాబాద్ కు చేరుకున్న రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ వెన్న రాజమల్లయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి తదితరులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి చిత్ర పటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

## భద్రాచలం రాములోరిని దర్శించుకున్న గవర్నర్

### ప్రత్యేక పూజల అనంతరం వేదాశీర్వచనం



భద్రాచలం,అక్టోబర్25 (ప్రజా మంటలు): భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ప్రధానాలయంలోని ధ్రువమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. గవర్నర్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో రమాదేవి అందజేశారు. అంతకుముందు గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ స్వాగతం పలికారు. గవర్నర్‌తో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వామివారిని దర్శించుకున్నారు.

## సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాధి ముబారక్ చెక్కులు పంపిణీ





కోరుట్ల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : కోరుట్ల నియోజకవర్గం లోని మెటు పల్లి పట్టణంలోని విఆర్ఎమ్ గార్డెన్స్ లో మెట్ పల్లి పట్టణ, మండలానికి సంబంధించిన ఇరవై మూడు లక్షల అరవై రెండు వేల ఐదువందల రూపాయల విలువ గల 70 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు, మెటుపల్లి పట్టణ మరియు మండలానికి సంబంధించిన ఒక కోటి ముప్పై తొమ్మిది లక్షల పదహారువేల నూటఇరవై నాలుగు రూపాయల విలువ గల 139 కళ్యాణలక్ష్మి,షాధి ముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ నిరు పేదలు ఆర్థికంగా లేక తమ ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే ఎంతో కష్టపడేవారు కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఎలాంటి కష్టం జరగకుండా చూడాలనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలను ఆదుకున్న దేవుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. అనారోగ్యంతో బాధపడే బాధితులకు కొంతైనా ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి చంద్రశేఖర రావు మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు విరాళం అందజేసిన దాతలు



కొడిమ్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానమునకు కొడిమ్యాల వాస్తవ్యులు గుఱ్ఱం ధర్మయ్య–బుచ్చవ్వల సంతానం గుఱ్ఱం రమేష్ %–% అనురాధల సంతానం పెద్ద కుమారుడు సాయి కిరణ్–మానస, చిన్న కుమారుడు: ప్రవీణ్, మనుమడు విరాజ్ ల కుటుంబం ఆలయానికి శాశ్వత చందా దారులుగా 25,121 /- రూపాయలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అంద జేసినారు. ఆలయానికి ధనరూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళా శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణమునకు, అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటీ,భక్తుల,గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## క్లాస్మేట్ కూతురికి ఆర్థిక సహాయం

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25 (ప్రజా మంటలు): ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కోమటికొండాపూర్ గ్రామంలో శ్రీమతి వేదామని అనారోగ్యంతో 5సంవత్సరల క్రితం చనిపోవడం వలన, వారి పాప అమ్మమ్మ వద్ద ఉండి చదువుకుంటుంది. శ్రీమతి వేదమని సహావిద్యార్థులు, వారి పాప పేరు మీద 50,000 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్సడ్ డిపాజిట్ చేసి, డాకుమెంట్స్ అందజేస్తూ ఆపా కు భవిష్యత్తు లో ఎలాంటి సమస్యలు ఉన్న మేము ఉన్నాం అనే భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న 2005–2006 ఎసెస్సీ బ్యాచ్ మెంట్స్ అందరు కలిసి ఇవ్వడం జరిగింది. వీళ్ళ బ్యాచ్ వాళ్ళు పూర్వ%శీ% కూడ పలువురికి సహాయం చేశారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

### ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటల) : గత బిఆర్ఎస్ హయంలో పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హల్ లో శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు.జనగామ టౌన్, జనగామ మండలంకు సంబందించిన 93మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్షా 116 చొప్పున రూ.9,310,788 విలువ గల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయి.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే. వినూత్న మైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు.పేదల సంక్షేమం కోసం గత రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని స్పష్టం చేశారు.





## దాసి వియా పుట్టినరోజు అన్నదానం

జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు): జనగామ పట్టణానికి చెందిన దాసి కృష్ణకాంత్ శిరీష దంపతుల కుమార్తె దాసి వియా పుట్టినరోజు సందర్భంగా అతిథి స్వగృహంలో చిన్న పిల్లల ఆశ్రమం వద్ద అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం, చిన్న పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్, ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ , ఫౌండేషన్ టీమ్ సభ్యులు శాద అశీష్,కరుణ్ ,పులిగిల్ల శ్రీకాంత్,వేముల రవీందర్,పూజారి దీపు,బొంకూరి కిరణ్,శ్రావణి,ఉదయ్ గుప్తా,అబ్దుల్, బెజాడి హరీష్ పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారివెంకటేశ్వర్లు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే వెంకటేశ్వర్లు సందర్శించి, విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను, అభ్యసించాలని చక్కటి వాతావరణం లో క్రమశిక్షణతో కూడినటువంటి, విద్యను విద్యార్థులకు అధ్యాపకులు అందించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల అధ్యాపకులు చెప్పినటువంటి విషయాలను క్షుణ్ణంగా అభ్యసించి రాబోయే పరీక్షలను విజయవంతంగా ఎదుర్కొని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు, అధ్యాపకులకు ,మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్, మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగులను వేధిస్తే 2016 చట్టం ప్రకారం శిక్షలు కఠినం



జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు): జనగామ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వికలాంగుల హక్కుల చట్టం –2016 లోని 91,92 సెక్షన్ లపై తెలంగాణ వికలాంగుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సమ్మయ్య జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తో 2016 చట్టం లోని 91,92 సెక్షన్ల ప్రాముఖ్యతను వివరించి సంబంధిత ప్రతులను అందజేశారు. చట్టం సెక్షన్ 92 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల సమ్మయ్య మాట్లాడుతూ సమాజంలో కుటుంబంతో సహా ఎవరైనా వికలాంగుల పట్ల సానుభూతి చూపడం కాదు సహానుభూతి అనగా సాటి మనిషిగా గుర్తించాలన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి, జిల్లా ప్రధాన కార్యదర్శి చీటకోడూరు ఐలేష్, చిలివేరి సంపత్. మెరుగోజు సుధాకర్,మోటే మల్లేష్, సరూప, సత్తిరెడ్డి,ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలి

జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు): విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. నర్మెట్ట మండలంలో పర్యటించిన కలెక్టర్, కేజీబీవీ తరగతి గదులను, మోడల్ హై స్కూల్ భోజనశాల ను సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేజీబీవీ విద్యార్థులకు కావలసిన అదనపు గదులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు పర్యవేక్షణలు చేపట్టాలని చర్యలు తీసుకోవాలన్నారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ 100% ఫలితాలు సాధించాలని, విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంపొందించుకొని ఇష్టతతో చదవాలని 10 / 10 సాధించాలని జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు సూచించారు. కావలసిన అదనపు వసతుల కొరకు ప్రతిపాదనలు అందించాలన్నారు.మోడల్ స్కూల్లో వంటగదిని సందర్శించి ఆహార వస్తువులను పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, మీ సేవ పెండింగ్ దరఖాస్తులను రిజిస్టర్ ల ద్వారా పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ క్రింద అందించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి రాము, మండల విద్యాశాఖ అధికారి అయిలయ్య, నర్మెట్ట తాసిల్దార్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర మరిచిన చరితార్థుడైన జర్నలిస్టు గణేశ్ శంకర్

## అక్టోబర్ 26... గణేశ్ శంకర్ విద్యార్థి జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు. అందులో కొందరు గుర్తింపు లేకుండా పోయారు. ఆలాంటి వారిని సందర్భం వచ్చినప్పుడల్లా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిన రెండు రోజుల తరువాత, మరొక అమర వీరుడు భారత దేశం కోసం తన ప్రాణాలను అర్పించాడు. 40ఏళ్ల వయసులో ఒక లక్ష్యం కోసం ప్రాణాలను పోగొట్టుకున్న అసలు సిసలైన దేశ భక్తుడు. అయితే దురదృష్ట వశాత్తూ చాలామంది ఆయనను, ఆయన త్యాగాన్ని మరచి పోయారు. ఆయన భగత్ సింగ్ లాంటి విప్లవ వీరులతో కలిసి పోరాడిన స్వాతంత్ర్య పోరాట యోధుడు, పాత్రికేయుడు, భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు, జాతీయోద్యమ కారుడు. అను వాదకుడు, ముఖ్యంగా హిందీ వార్తాపత్రిక "ప్రతాప్" వ్యవస్థాపక సంపాదకుడిగా సుపరిచితుడు. ఒక వార్తా పత్రిక వేదికగా,18 సంవత్సరాల పాటు బ్రిటిష్ వలస పాలనపై రాజీ లేని పోరు సల్పి పోరాడిన దమ్మున్న ఎడిటర్. విద్యార్థి ఆయనే గణేశ్ శంకర్ విద్యార్థి. అరుదైన వ్యక్తిత్వం కలిగిన గణేష్ శంకర్ తనకు తానే తన పేరు చివర "విద్యార్థి" (జ్ఞానాన్ని కోరేవాడు) అనే పదాన్ని చేర్చుకున్నాడు.

గణేశ్ శంకర్ విద్యార్థి (26 అక్టోబర్ 1890 %-% 25 మార్చి 1931) ఫతేపూర్ జిల్లా హాథ్‌గావ్ అనే గ్రామంలో ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. మంగోలి అనే గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే తండ్రి జయ నారాయణ్ శిక్షణలో ప్రాథమిక విద్యను అభ్యసించి తర్వాత మంగోలి, విదిశలలో హైస్కూలు విద్య చదివాడు. పేదరికం కారణంగా చదువు కొనసాగించ లేక గుమాస్తాగా, అధ్యాపకునిగా కాన్పూరులో పనిచేశాడు. ప్రజా జీవితం పట్ల, జర్నలిజం పట్ల ఆసక్తి కలిగివుండి జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. విప్లవ భావాలను ప్రచారం చేస్తున్న కర్మయోగి, స్వరాజ్య అనే హిందీ ఉర్దూ పత్రికలకు ఆయన పంపిణీ దారుగా పనిచేస్తూ క్రమేపీ ఆ పత్రికలలో రచనలు చేయడం ప్రారంభించాడు. ఆ క్రమంలో "విద్యార్థి" అనే కలం పేరును పెట్టు కున్నాడు. ఆయన ప్రతిభ చూసి పండిట్ మహావీర్ ప్రసాద్ ద్వివేది 1911లో తన హిందీ సాహిత్య మాసపత్రిక "సరస్వతి"లో ఉప సంపాదకునిగా ఉద్యోగం ఇచ్చాడు. అయితే సాహిత్యం కంటే వర్తమాన విషయాలు, రాజకీయాలలో ఉన్న ఆసక్తితో హిందీ రాజకీయ వారపత్రిక "అభ్యుదయ"లో ఉప సంపాదకునిగా ఆయన చేరాడు.

1913లో కాన్పూరుకు తిరిగి వచ్చి పాత్రికేయుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా తన జీవితాన్ని మలుచు కున్నాడు. "ప్రతాప్" అనే విప్లవాత్మక వారపత్రికను స్థాపించి తను మరణించే వరకు 18 సంవత్సరాలపాటు నడిపాడు. ఆ పత్రిక అనతి కాలంలోనే అన్నిరకాల అణచివేతలు వ్యతిరేకంగా పోరాడే పత్రికగా గుర్తింపు పొందింది. ఆ పత్రిక ద్వారా గణేష్ శంకర్ రాయబరేలీ రైతుల పక్షాన, కాన్పూరు మిల్లు కార్మికుల పక్షాన నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఫలితంగా పలుమార్లు న్యాయస్థానాలలో అభియోగాలను ఎదుర్కొని భారీ జరిమానాలను చెల్లించాడు. ఐదు సార్లు జైలుకు వెళ్ళి వచ్చాడు.

1916లో లక్నోలో మహాత్మా గాంధీని ఆయన తొలిసారి కలిసి జాతీయోద్యమంలో చేరాడు. 1917-18లలో హెూమ్ రూల్ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కాన్పూర్ జౌళీ కార్మికుల మొదటి సమ్మెను ముందుకు నడిపించాడు. 1920లో ప్రతాప్ దినపత్రిక ఎడిషన్‌ను ఆరభించాడు. అదే ఏడాది రాయ్‌బరేలీ రైతాంగ పోరాటంలో అరెస్ట్ అయ్యి రెండేళ్ళు కఠిన కారాగారశిక్ష అనుభవించాడు. 1922లో విడుదలైన వెంటనే ఫతేగఢ్‌లో ఒక సభలో రాజ్య ద్రోహాన్ని ప్రేరేపించే విధంగా ప్రసంగించాడనే కారణంతో తిరిగి వెంటనే అరెస్టు చేశారు. ఫతేగఢ్‌లో జరిగిన ప్రావిన్షియల్ పొలిటికల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడిగా శంకర్‌కు దేశద్రోహ ప్రసంగానికి జైలు శిక్ష విధించ బడింది.

1924లో భగత్‌సింగ్ కు సన్నిహితుడై ఆయన భగత్‌సింగ్‌తో కలిసి పోరాడాడు. తరువాత చంద్రశేఖర్ అజాద్‌కు కూడా సన్నిహితుడయ్యాడు. 1925లో స్వరాజ్ పార్టీ తరఫున ప్రావెన్షియల్ శాసన సభలకు జరిగిన ఎన్నికలలో కాన్పూర్ నుండి శాసన సభ్యుడిగా ఎన్నికై 1929 వరకు కొనసాగాడు. 1929లో కాంగ్రెస్ పార్టీలో చేరాక తన సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 1928లో మజ్దూర్ సభను స్థాపించి మరణించే వరకూ నాయకత్వం వహించాడు.1929లో యునైటెడ్ ప్రావిన్స్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించ బడ్డాడు. ఆ ప్రాంతంలో సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1930లో గోరఖ్ పూర్, న్యూ ఢిల్లీలలో జరిగిన హిందీ సాహిత్య సమ్మేళనాలకు హాజరయ్యాడు. అదే సంవత్సరం తిరిగి అరెస్టయి జైలుకు వెళ్ళాడు. గాంధీ - ఇర్విన్ సంధి ప్రకారం 1931 మార్చి 9న విడుదలయ్యాడు.

కరాచీలో జరిగే కాంగ్రెస్ సమావేశాలకు హాజరు కావాలని తయార వుతుండగా అదే సమయంలో కాన్పూరులో మత ఘర్షణలు చెలరేగాయి. గణేశ్ శంకర్ విద్యార్థి అల్లరి మూకల మధ్య నిలబడి వారిని వారించి వేలాది మంది అమాయకుల ప్రాణాలను కాపాడాడు. వారిలో హిందువులు, ముస్లిములు కూడా ఉన్నారు. ఈ ప్రయత్నంలో ఆయనను ఒక అల్లరి మూక దారుణంగా పొడిచి చంపింది. అలా మత పరమైన ఘర్షణలు అడ్డుకునే క్రమంలో అమరుడు అయినాడు.

# వెలితే శత్రువు

నిన్న తప్పిపోయిన నన్ను
నేడు వెతుకుతుంటే

జవాబు మౌనంగా
తలదించుకుంది

నా లోపలి నిజాలు
ఎదురుపడితే

నేను ఒంటరిగా మ్రగ్గే
ఏకాంతాన్ని

నా మనసుకు పెద్దమనిషిలా
ఒకరుంటే బాగుండు.

రోజులు ఖర్చవుతుంటే
భయం హెచ్చరిస్తుంది

ఎక్కడో ఎవరికోసమో
ఏదో ఓ ఎదురుచూపు

అన్నీ ఉన్నా, అంతా తెలిసినా
మనసుకు వెలితే శత్రువు.

... చందలూరి నారాయణరావు
9704437247

# పరమాత్మ కరుణిస్తేనే...?

గట్టిగ అరిస్తే
"గెలిచినట్టు" కాదు
మౌనంగా ఉంటే
"ఓడినట్టు" కాదు..!

వీధిలో "కుక్కలు"
మొరిగితేజే
"గజరాజులు"
గజగజ వణకవు..!

తాతకి "దగ్గు"
చేపకు "ఈత"
ఎవరూ నేర్పలేరు..!
కరుడు గట్టిన దొంగను
ఎవ్వరూ మార్చలేరు..!

తాటాకు చప్పుళ్ళకు
"కుందేళ్ళు" బెదరవు..!
"ఉరుములు" ఉరిమిన
"మెరుపులు" మెరిసిన
"కుంభ వర్షాలు" కురవవు..!
"పచ్చని పంటలు" పండవు..!
"ఆకలి మంటలు" ఆరవు...!.

నిజానికి ఆ దివిలోని...
పరమాత్మ కరుణిస్తేనే...
ఈ భువిలో...ఎవరికైనా...
"కళ్యాణం" జరిగేది..!
"కడుపు" పండేది..!
"మనసు" నిండేది..!

కోపంతో "పళ్ళు" కొరికితే
ఉద్రేకంతో "పిడికిళ్లు" బిగిస్తే
గట్టిగా "గొంతులు" చించుకుంటే
సమస్యలు "పరిష్కారం" కావు..!

"శాంతి మంత్రాలు" జపిస్తేనే...
"స్నేహ హస్తాలు" ఏకమైతేనే...ఈ
జీవితం...సుభిక్షం..! సురక్షితం..!
సుఖసాగరం..! సువర్ణ శోభితం..!

రచన:"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

# కులగణనతోనే సామాజిక న్యాయం

జనగణన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు దిక్సూచిగా పనిచేస్తుంది. ప్రజాస్వామ్య దేశాల్లో సామాన్యుని సాధికారిత యువజన సాధికారిత 'మహిళా సాధికారిత సాధనకు జనగణన సమాచారాన్ని సమకూరుస్తుంది. జనగణన వాయిదాలి భారత దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బృహత్తర జనగణన నిర్వహిస్తారు. 2021 లో జరుగవలసిన జనగణన పదే పదే వాయిదా పడుతుంది.కోవిడ్ కారణంగా భారత్ లో జనగణన వాయిదా పడినప్పటికి. అమెరికా' చైనా' బ్రిటన్ 'బంగ్లాదేశ్ నేపాల్ దేశాలు మహమ్మారికి వెరువకుండ జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేసి, అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాయి.

భారత దేశములో జనగణన చేపట్టాలన్న స్వచ్ఛంధ సంస్థల పౌర సమాజం చేస్తున్న ఆందోళన ఒత్తిడిని ప్రభుత్వం పెడచెవిన పెట్టడం శోచనీయం.
మేము ఎంతో మా వాటా అంత అన్న నినాదంతో బి' సి వర్గాలు చేస్తున్న పోరాటాలు దేశ వ్యాప్తంగా రాజ్యాదికారంలో బలహీన వర్గాల వాటా కోసం ఉద్యమాలు ఉదృతంగా సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసే దాకా వెనక బడిన వర్గాల కుల గణన వాయిదా వేయాలని ప్రభుత్వం భావించడమే జనగణనలో అసాధారణ జాప్యానికి కారణమనే వాదనలు సామాజిక రాజకీయ వేత్తలు వ్యక్తం చేస్తున్నారు.

78 సంవత్సరాల స్వాతంత్ర భారత్ లో జరిగిన అభివృద్ధి ఫలాలు ప్రజా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు సరైన విధంగా ఆశించిన స్థాయిలో సకూరలేదనే అంశాలు బయటపడతాయనే ఆందోళన జనగణన వాయిదాకు కారణం కావచ్చును అనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం జనగణన కార్యక్రమాన్ని వాయిదా వేయడం వల్ల దేశంలో పేదరికం' నిరుద్యోగం ఆర్థిక అసమానతలు 'వలసలు ' ఆకలి చావులు' లింగవివక్ష 'బాలకార్మికులు' గ్రామీణ పట్టణ వ్యత్యాసాలు ' విధ్య వైద్య సౌకర్యాలు 'అవస్థాపన సౌకర్యాలు' ప్రాంతీయ అసమానతల వ్యాప్తిని తీవ్రతను అంచనా వేయలేక పోవడం వల్ల అభివృద్ధి మందగిస్తుంది.

జనగణన సమాచారం ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ నిధులు ఇతర వనరుల కేటాయింపు నియోజక వర్గాల హద్దుల నిర్ణయం ఎస్సీ 'ఎస్టీ' బీసీ మహిళలకు' రాజకీయ ప్రాతినిధ్యం అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన ఆర్థిక.వికేంద్రీకరణ స్థానిక సంస్థల సాధికారిత సహజవనరుల 'వినియోగం వనరుల కేటాయింపు' పంపిణీ ఏవిధంగా జరుగుతుంది అనే సమాచారం తెలుస్తుంది. గ్రామ' పట్టణ' మున్సిపల్ వార్డ్ స్థాయిలో విధ్య' వైద్య తాగు' నీరు రవాణా 'రోడ్ల మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమాచారం జనగణన ద్వారా తెలుసుకోగలరు. 1990 సంవత్సరంలో భారత్ లో లింగ నిష్పత్తి దెబ్బతింటుందని జనగణన ద్వారానే తెలిసింది. గర్భములో పెరిగేది ఆడ పిల్ల అని తెలియగానే బ్రూణ హత్యాలకు పాల్పడటం వల్ల స్త్రీ' పురుష నిష్పత్తి లో అసమానతలు చోటుచేసుకున్నాయి . ప్రభుత్వం ఆడ శిశువుల హననాన్ని నిషేధించింది. భేటీ బచావో భేటీ పడావో వంటి కార్యక్రమాలకు దేశంలో ఆర్థికంగా ' పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు స్వచ్ఛ బారత్ కార్యక్రమాలకు జనగణన ప్రేరణగా నిలిచింది. జాతీయ స్థాయిలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు పేదలకు ఉచిత ఆహార పంపిణీ' గ్యాస్ కనెక్షన్ 'ఆహార భద్రత చట్టానికి జనగణన వల్ల వచ్చిన సమాచారం చాలా ఉపయోగపడ్డది.

దేశ వ్యాప్తంగా జనగణన లో కుల గణన చేయాలన్న డిమాండ్ ఊప%శీ%దుకుంది. కుల గణన చేపట్టటానికి జనగణన అంశాలలో కులగణన అంశాన్ని అధనంగా చేర్చితే సరిపోతుంది.అనేక పార్టీలు సామాజిక కుల సంఘాలు కుల ఆధారిత జనగణన కొరకు ఒత్తిడి చేశాయి.2011 జనాభా లెక్కల సందర్భములో బలంగా చేసిన డిమాండ్ ను 2018 లో కులగణనకొరకు ప్రభుత్వం ఒప్పుకుంది. కేంద్ర ప్రభుత్వం సుప్రీమ్ కోర్ట్ కు కులగణన సమాచారాన్ని ఇవ్వలేమని పాలన పరమైన చిక్కులు సంక్లిష్టత ఉందని కుల గణన సమాచారాన్ని బయటకు చెప్పడం సున్నిత అంశమని అనాసక్తి వ్యక్తం చేసింది. కులగణన ద్వారా దేశములో కులతత్వం పెరుగుతుందని
కుల వ్యవస్థ సుస్థిరతకు దోహద పడుతుందనే బావన కలుగుతుందని సాకులు చెబుతుంది.కేంద్ర ప్రభుత్వ వైఖరి బి ,'సి వర్గాలకు ఆశనిపాతంగా పరిణమించింది.

సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆయా నియోజక వర్గాల్లో కులం ఆధారంగా జనాభా కుల ఓటర్ల ఆధారంగా అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయిస్తున్నారు. అప్పుడు కులతత్వం అడ్డు రాధా? కులగణనచేస్తేనే కుల వ్యవస్థ బలపడుతుందా? రాజకీయ పార్టీలు అవలంభిచే దంద్వ వైఖరి సరైంది కాదు.
కులాల ఆధారంగా జనాభా లెక్కలు జరిగితే రిజర్వేషన్ పరిధి 50 శాతం పైగా పెంచాలన్న డిమాండ్ ఉద్రుత మౌతుంది .విధ్య వైద్య రాజకీయ రంగాల్లో మరింత ప్రాతినిథ్యం పెంచాలన్న డిమాండ్ పెరుగుతుందన్న అక్కసు ప్రభుత్వానికి వుంది. 2020 ప్రకారం దేశ జనాభాలో 10 శాతం దగ్గర74.3శాతం సంపద40 శాతం జనాభా దగ్గర22.9 శాతం మరో 50 శాతం జనాభాకు కేవలం2.8 శాతం సంపద వుందని పేర్కొంది. సుప్రీమ్ కోర్ట్ పలు సందర్భాల్లో కొత్తగా రిజర్వేషన్స్ ఇవ్వాలంటే విశ్వసనీయమైన గణాంకాలు వుండాలని ఇది రాజ్యాంగ అనివార్యం అని ప్రభుత్వానికి సూచించింది.

జనగణన లో కులగణన చేయడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సామాజిక ఆర్థిక పంపిణీ న్యాయం సిద్ధించి ప్రజాస్వామ్యం .వర్థిల్లుతుంది సకాలములో జనగణన నిర్వహించి, సమాచారాన్ని సేకరించకపోతే పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు ఎండ మావులయ్యే ప్రమాదం వుంది.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
కరీంనగర్, 9440245771

# వచ్చే నెలాఖరులోగా స్పోర్ట్స్ పాలసీ



తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో భాగమైన యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (జఎఖఇూజ), యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ (జమాం), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు (రాయిఉ) సంబంధించి పలు వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అందులో చేయాల్సిన మార్పులుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తన దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా అక్కడి కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా గుర్తించిన అంశాలను ముఖ్యమంత్రి తెలియజేశారు.. రెండు రోజుల క్రితం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి దక్షిణ కొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దక్షిణ కొరియా క్రీడా వర్సిటీతో పాటు క్రీడా రంగంలో ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా గుర్తింపు పొందిన ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ యూనివర్సిటీ అనసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మరో పది రోజుల్లోనే స్పోర్ట్స్ పాలసీకి సంబంధించిన గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్ ను వెంటనే తయారు చేయాలన్నారు. వచ్చే రెండేళ్లలో నేషనల్ గేమ్స్ కు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ను సంప్రదించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ( క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు...

# మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో మధుయాష్కీ గౌడ్ భేటీ

సికింద్రాబాద్ అక్టోబర్ 25 (ప్రజామంటలు)
కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్వారి నివాసంలో కలిశారు. జీవన్ రెడ్డికి ఆత్మీయులు, అనుచరుడు, కాంగ్రెస్ నాయకుడైన జగిత్యాలకు చెందిన గంగారెడ్డిహత్య విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో తీవ్ర మనస్థాపంలో ఉన్న జీవన్ రెడ్డికి తన సానుభూతిని తెలిపారు. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంలో జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, ఆయన సేవలు పార్టీకి మరింత అవసరమని మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో పార్టీ ఎమ్మెల్యేలు ఓడిపోయినప్పటికీ, పట్టపద్దుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా జీవన్ రెడ్డి గెలిచారంటే ప్రజల్లో ఆయనకున్న బలం ఏంటో తెలుస్తుంది అన్నారు. అలాంటి జీవన్ రెడ్డి గారిని పార్టీ ఎప్పటికీ కాపాడుకుంటుందని, ప్రస్తుత పరిణామాలు, ప్రభుత్వ పాలన



విషయంలో ఆయన తెలిపిన అభ్యంతరాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ఎప్పటికీ పట్టుకొమ్మలని, వారిని ఎట్టి పరిస్థితులను దూరం చేసుకోకూడదనేదే పార్టీ విధానం అన్నారు.



అర్జీలను స్వీకరించి ఎండార్స్ మెంట్ చేస్తున్న చిన్నారెడ్డి



సీఎం రేవంత్ రెడ్డి సవాల్ ను స్వీకరిస్తున్నాం, మూసి పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలకోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




# ఎంప్లాయ్మెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ ఉద్యోగులను ఆదుకోవాలని మాంటి సీతక్కకు వినతి

హైదరాబాద్ అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎంప్లాయ్మెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ లో గత 12-18 సంవత్సరాలుగా ప్రబడి విధులు నిర్వహిస్తున్న (గత కాంగ్రెస్ ప్రభుత్వ ఫ్లాగ్ పిప్ పథకాలైన రాజీవ్ యువకిరణాలు, రాజీవ్ ఉద్యోగశ్రీ అమలు పరిచిన) కాంట్రాక్టు ఉద్యోగులకు గత 4 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 6% వేతనం పెంపుదల మరియు గత 12 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఉద్యోగ బద్రత అమలుపరిచి, SERP ఉద్యోగులతో సమానంగా పేస్కేల్ మంజూరి చేసి, వేతనాల స్థిరీకరణ చేయాలని పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి. ఆర్.డబ్ల్యూ.యస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ (సీతక్క) కు కాంట్రాక్ట్ ఉద్యోగులు వినతి పత్రం ఇచ్చారు. ఉన్నత చదువులు చదివి, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టి ఎస్ ఐ ఆర్ డి (పూర్వం ఏపిఏఆర్డి) నోటిఫికేషన్ల e నియమించబడి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్నప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యంత ప్రాముఖ్యమైన "రాజీవ్ యువకిరణాలు, రాజీవ్ ఉద్యోగశ్రీ" పథకాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుండి అప్పటి ముఖ్య మంత్రులు "వై.యస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి" ప్రారంభించిన పథకాలను అమలుపరిచాము. మా ప్రతిభను గుర్తించి అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత 12 సంవత్సరాల క్రితం ఈసీ మీటింగ్ నిర్వహించి మాకు సెర్ప్ తో సమానమైన హెచ్ ఆర్ పాలసీని ఇవ్వాలని నిర్ణయం తీసుకొని అమలుపరుచుటకు ఆదేశాలు జారీ చేశారని, కానీ ఇంత వరకు ఈ ఆదేశాలు అమలు కాలేదని వినతి పత్రంలో తెలిపారు.

హెచ్ ఆర్ పాలసీ అమలుకాకపోవడం వల్ల,



సరియగు జీత భత్యాలు లేక, ప్రమోషన్స్ లేక ఉద్యోగపరంగా తీవ్రంగా నష్టపోయామని, అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న మేము, గత ప్రభుత్వం వారికి విన్నవించుకున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అనే దురుద్దేశ్యంతో మాకు రావాల్సిన ఉద్యోగ భద్రత హెచ్ ఆర్ పాలసీ, ఏ స్కిట్, ఇతర అలవెన్సులు ఇవ్వలేదని, నియామకం ప్రకారం రావాల్సిన వేతన పెంపుదల కూడా చేయలేదని, ఇప్పటికైనా న్యాయం చెలని వీరు మంత్రిని కోరారు.

# మహిళల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభ :కలెక్టర్ పమేలా సత్పతి

హుజురాబాద్ అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
పోషకాహార లోపం బారిన పడకుండా మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే మూడు నెలల కిందట శుక్రవారం సభ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు.అంగన్ వాడీ కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించ సభకు మహిళలు తప్పనిసరిగా రావాలన్నారు. దీంతో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు మొదట తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని.. మహిళలందరూ మూడు నెలలకోసారి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇవే పరీక్షలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేయించుకుంటే సుమారు రూ. 40 వేలకు పైన అవుతాయన్నారు. మనకు వచ్చే వ్యాధులను ముందే గుర్తించి జాగ్రత్త పడాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్ళుగా అప్ గ్రేడ్ చేసి టీచర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులను కేంద్రాలకు విధిగా పంపించాలని తల్లులకు సూచించారు. భ్రూణ హత్యలు పాపమని.. కడుపులో ఉన్న బిడ్డ ఆడపిల్ల అని తెలిస్తే బయటి ప్రపంచం చూడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్ల అయినా మగపిల్లాడు అయినా ఒకేలా చూడాలన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ..ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉండి విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందని.. కుటుంబం బాగుంటేనే ఊరు.. తద్వారా సమాజం బాగుపడుతుందన్నారు. మహిళలు తప్పనిసరిగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ కనుకయ్య, అంగన్ వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

# అధైర్య పడకండి అండగా ఉంటాం

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

రాయికల్ అక్టోబర్ 25(ప్రజా మంటలు) :
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మల్లాపూర్ మండల వ్యవసాయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై , తిరిగి వెళుతూ రాయికల్ పట్టణంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం విప్ కు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం గత పది సంవత్సరాలుగా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అధైర్య పడకండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆలయ కమిటీ, ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదించారని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరో ప్రతిపాదనతో మార్పులు చేసి బిఆర్ఎస్,ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలను చేర్చారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లారు.
సంబంధిత మంత్రులు,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతానన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ ను కార్యకర్తలు సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్, నాయకులు బాపురపు నర్సయ్య,ఎద్దండి భూమారెడ్డి,దివాకర్ రెడ్డి,దాసరి గంగాధర్, మున్ను,షకీర్,శ్రీకాంత్,కడకుంట్ల నరేష్,ఇంతియాజ్, రాకేష్ నాయక్,కోడిపెల్లి ఆంజనేయులు,తలారి రాజేష్,గంగారెడ్డి,నరసింహారెడ్డి,గుండేటి ఆనందం, రాజీవ్,శివ,రాజేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కుల మత రహిత సమాజం విద్యతోనే సాధ్యం

## ఆధిపత్యం కోసం కాదు అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తా

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
కుల మత రహిత సమాజం విద్యతోనే సాధ్యమని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల గొల్ల పల్లి రోడ్డు లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ను సందర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం నుండి తరలి పోయిన సోషల్ వెల్ ఫేర్ మహిళ డిగ్రీ కళాశాల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో జగిత్యాల కు తీసుకువచ్చి 240 సీట్లు సాధించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కళాశాలలో జగిత్యాల జిల్లా దళిత సంఘాల సభ్యులు,కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత రహిత సమాజం కావాలంటే విద్య తోనే సాధ్యమని, విద్యార్థినిలు గొప్ప లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలన్నారు. కళాశాలను జగిత్యాలకు మళ్ళీ బదిలీ చేసిన ముఖ్యమంత్రికి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కౌన్సిలర్ లు పద్మవతి పవన్, కూతురు రాజేష్, ప్రిన్సిపల్ శ్రీలత, కో ఆప్షన్ శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్, ధుమాల రాజ్ కుమార్, బోనగిరి నారాయణ, చెట్పల్లి సుధాకర్, శరత్ రావు, గట్టు రాజు, సుమన్ రావు, భిక్షపతి, ప్రవీణ్ రావు, నక్క గంగాధర్, సంగెం శ్రీనివాస్,పవన్, సంకే మహేష్,క్రాంతి, సునీల్,సురేందర్,గంగాధర్,రవి,గంగారాం,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లీడ్ ఉద్దేశ్యం

## న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి

జమ్మికుంట, అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం స్కూల్స్ లో ఘనంగా లెడ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు న్యూ మిలీనియం స్కూల్స్ వారిని అన్ని రకాలుగా తీర్చి దిద్దుతుందని తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో విద్యార్థులు ఇంటి వద్ద వారు తయారు చేసిన ప్రాజెక్టులను తీసుకొని వచ్చి పాఠశాలలో ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన వారు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు చేసిన ప్రాజెక్టు లు వారు ప్రజెంటేషన్ చేసే విధానాన్ని చూసి ఆశ్చర్యపోయారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని ఈ విధంగా వెలికి తీసి వారిలో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తున్న న్యూ మిలీనియం స్కూల్స్ మేనేజ్మెంట్ ను అభినందించారు. క్రమశిక్షణకు మారుపేరైన న్యూ మిలీనియం విద్యా సంస్థలు విద్యార్థులకు విద్యతోపాటు ఇతర యాక్టివిటీస్ లో కూడా ప్రావీణ్యం పెంపొందించే విధంగా వారికి బోధన చేయడం ఈ పాఠశాలల ప్రత్యేకత అని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా అద్భుతమైన కార్యక్రమాలను విద్యార్థులకు నేర్పుతామని భవిష్యత్తులో వారిని వివిధ స్థాయిల్లో బహుమతులు గెలుచుకునేల వారికి మా విద్యా బోధన అందిస్తామని మిలీనియం స్కూల్స్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ పి విశ్వనాథరెడ్డి వరుణ్ రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హజార్ ప్రియాంక ,శారద, మినహాజ్, లావణ్య, తిరుపతి రెడ్డి తోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ

## - ప్రైవేట్ ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల మంజూరి కృషి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
తన విద్యా సంస్థల్లో నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి .నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శుక్రవారం కరీంనగర్ మండలంలోని పలు విద్యాసంస్థల్లో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి, క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది..తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను పట్టభద్రులు ఉపాధ్యాయులు నిరుద్యోగులు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి నాలుగు జిల్లాలు పర్యటించానని అన్ని వర్గాల నుండి తనకు సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు... ప్రస్తుతం తాను ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వెల్లడించారు నవంబర్ 6 లోపు ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. ఓటరు నమోదు సులభతరం చేసేందుకు తాను మిస్డ్ కాల్ క్యాంపియన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.




తాము కేటాయించిన నంబర్ కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది నేరుగా వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని అన్నారు...నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తాను రాజకీయంలోకి వస్తున్నట్టు తెలిపారు... గత కొన్నిసంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్టత సేవలు అందించారు.. ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే డబ్బులను పట్టభద్రుల అభివృద్ధికి నిరుద్యోగ యువత కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పడుతానని ఇప్పటికే ప్రకటించారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# కోరుట్ల పట్టణంలో సర్వ రోగ నివారిణి

## స్వర్ణ ప్రాష పంపిణి



కోరుట్ల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
కోరుట్ల పట్టణంలో దేవా ఆయుర్వేద హాస్పిటల్ మరియు కోరుట్ల మెడికల్ అండ్ ఆయుర్వేదిక్ స్టోర్స్ లో నిర్వహించిన "స్వర్ణ ప్రాషణ" శిబిరానికి అధిక సంఖ్యలో పిల్లలు హాజరై స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ రానవేణి ప్రభాకర్ మాట్లాడుతూ, దాదాపు ఏడు నెలలుగా పిల్లలు ఈ స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని తీసుకుంటున్నారని, పిల్లల్లో చాల మంచి ఫలితాలు వస్తున్నాయి . తరచూ వచ్చే జలుబు ,దగ్గు మరియు ఇతర సీజనల్ వ్యాధులు ఎక్కువగా రావడం లేదు. పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగింది,వాళ్ళ మానసిక ఎదుగుదలలో కూడా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు.ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరగడం, జీర్ణ సంబంధ విషయాలలో కూడా మంచి మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. ఈ ఔషధం పిల్లల్లో ఒక సర్వరోగ నివారిణి లాగ పని చేస్తుందని చెప్పారు.ఈ ఔషధాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున వేస్తాము .ప్రతినెలా క్రమం తప్పకుండా 30 నెలలు తీసుకున్నట్లైతే పిల్లల్లో అద్భుత మైన ఫలితాలు కలుగుతాయి. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఈ ఔషధంపై అనేక క్లినికల్ ట్రయల్స్ జరిగాయని , దేశ వ్యాప్తంగా అన్ని ఆయుర్వేద హాస్పిటల్ లలో ఈ ఔషధాన్ని ఇస్తున్నారు. కావున నిరభ్యంతరంగా పిల్లలకు ఈ ఔషధాన్ని ఇవ్వవచ్చని తెలియజేశారు.మేము దాదాపు పన్నెండు సంవత్సాల నుండి ఈ ఔషధాన్ని మా పేషంట్స్ వాళ్ళ పిల్లలకు ఇస్తున్నాము.ఇతర పిల్లలకు కూడా ఈ ఔషధం చేరాలనే సత్ సంకల్పంతో అతి తక్కువ ధర కేవలం వంద రూపాయలకే ఈ ఔషధాన్ని ఇస్తున్నాము , కావున ప్రజలందరూ ఈ సదవకాశాన్ని ఉపయోంచికోవాలని డా.ప్రభాకర్ తెలియజేశారు.ఈ రోజు దాదాపు నూట యాభై మంది పిల్లలు స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అక్యు పంక్చర్ థెరపీ , ఫిజియో థెరపీ నిపుణులు శ్రీమతి గంప లక్ష్మి నరేష్ , హాస్పిటల్ వ్యవస్థాపకులు గంప నరేష్, గంగా సాయబు,రజిత, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# 12 బీడీ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి



కోరుట్ల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
బీడీ కార్మిక శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తూ వారి సంక్షేమం హక్కుల కోసం, సమస్యల సాధన కోసం, నిరంతరం పోరాడుతున్న బీడీ కార్మిక సంఘం మల్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని బీడీ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొక్కుల శాంత, సుతారి రాములు పిలుపునిచ్చారు.
శుక్రవారం రోజున శ్రీ ఆంజనేయ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో కొక్కుల శాంత మాట్లాడుతూ 1964న ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి జిల్లాస్థాయి రెండవ మహాసభను మల్యాల మండలంలో ఈనెల 26 నిర్వహిస్తున్నామని, ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. బీడీ పరిశ్రమలోని బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధానాలపై, యూనియన్ భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
ప్రధానంగా బీడీ కార్మికులకు కనీస వేతనాలు, జీవో, బీడీ పరిశ్రమ విధించిన ఆంక్షలు, డేంజర్ గుర్తులను తొలగించాలని, జీఎస్టీ పనులను తగ్గించాలని, నెలకు 26 రోజుల పని కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ నుండి రాజీనామా అనంతరం చెల్లించే కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన బీడీ కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, సంక్షేమ దావాఖనలకు తగిన నిధులు కేటాయించి, ఇదివరకు ఇచ్చిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అన్ని వర్గాల కార్మికులకు, సిబ్బందికి జీవన భృతి 4000 ఇవ్వాలన్నారు. కార్మికులకు గతంలో మాదిరిగా ప్రతినెల కూలీ డబ్బులు కంపెనీ ద్వారా చెల్లించాలన్నారు. మహాసభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు, చాడ గోవర్ధన్, వెన్న సురేష్ సమన్వయలు పాల్గొంటారని వివరించారు.
కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చేన్న విశ్వనాథం, ఎండి ముక్రం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తుల వెల్లువ

### 'ప్రజావాణి' లో 1010 అర్జీలు దాఖలు

### ఓపికతో దరఖాస్తులపై ఎండార్స్ చేసిన చిన్నారెడ్డి



హైదరాబాద్ అక్టోబర్ 25 (ప్రజ మంటలు) :
ముఖ్యమంత్రి " ప్రజావాణి " కార్యక్రమంలో డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. కేవలం డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దాదాపు 500 దరఖాస్తులు అందాయి. శుక్రవారం నాటి ప్రజావాణి లో మొత్తం 1010 అర్జీలు దాఖలు అయ్యాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జీ డాక్టర్ జీ చిన్నారెడ్డి ఎంతో ఓపికతో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా చదివి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. అవసరం మేరకు ఆయా శాఖల అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి అర్జీధారుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ కూడా అర్జీదారుల సమస్యలు విన్నారు. మొత్తం 1010 ఆర్జీలలో మైనారిటీ సంక్షేమ శాఖకు సంబంధించి 200 అర్జీలు అందాయి. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దాదాపు 500 అర్జీలు దాఖలు అయ్యాయి. రెవెన్యూ శాఖకు చెందిన 76 అర్జీలు, ఎనర్జీ శాఖకు 57 అర్జీలు, పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖకు 35 అర్జీలు, ప్రవాసి ప్రజావాణి కార్యక్రమానికి 6 దరఖాస్తులు , ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమంలో అందాయి.



# గీతా కార్మికులకు రక్షణ కాటమయ్య కిట్ల పంపిణీ

గొల్లపెల్లి అక్టోబర్ 25 (ప్రజా మంటలు)
గొల్లపల్లి మండలం లోని చిల్వకోడూరు లోత్తునూర్ గ్రామాలలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు ప్రభుత్వం నుండి అందిస్తున్న కల్లు గీత కార్మికుల కాటమయ రక్షణ కవచం(కిట్లును)ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. సుమారు 80 కి పైగా కిట్లను గీత కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా గీత కార్మికులకు కటమయ రక్షణ కీట్లను పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ కాటమయ కిట్ల వలన గీత కార్మికులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని,ప్రభుత్వం గీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తుందని,ఈత వనాలను పెంచడానికి ప్రభుత్వమే ఈత చెట్లను గీత కార్మికులకు పంపిణీ చేయడం జరుగుతుందని,అర్హులైన ప్రతి గీత కార్మికుడికి కిట్లను అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శాంత్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి సాయి బాబా, తాసిల్దార్ వరర్ధన్, ఎక్సైజ్ సీఐ మహేందర్ సింగ్,ఎంపీడీవో రాంరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పలు వార్డులలో అభివృద్ధి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, చైర్పర్సన్

జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజామంటలు) :
పట్టణంలో 23, 24, 26, 27, 28 వార్డులలో 25 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి,ఆయా వార్డులను అధికారులు,నాయకులతో కలిసి శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణం లో ప్రతి వార్డులో నూతన తాగునీటి పైప్ లైన్ వేయటం జరిగిందన్నారు. మజీద్, ఆలయాల అభివృద్ధికి నిదులు మంజూరు చేయటం జరిగిందని, జగిత్యాల ప్రజలు కుల మత బేధం లేకుండా కలిసి కట్టుగా ఉంటారన్నారు.
15ఫైనాన్స్,ఎల్ అర్ ఎస్ ద్వారా వచ్చిన నిదులు పట్టణ ప్రగతి కోసం ఉపయోగించుకోవాలన్నారు. పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిదులను కోరారు.
21 కోట్లతో పట్టణం లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కాంట్రాక్టర్లకు సైతం బిల్లులు మంజూరు చేయటం జరిగిందని, డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాల కల్పన పనులు శర వేగంగా జరుగుతోందన్నారు.
ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు గుర్రం రాము, జుంబర్తి రాజ్ కుమార్, రజీయుద్దీన్, కౌసర్ బేగం షకీల్, పద్మవతి పవన్, నాయకులు ధాకర్,జిలానీ,గిరి,శరత్ రావు,పవన్,అంజయ్య,బాలే శంకర్, కౌన్సిలర్ లు, మున్సిపల్ బ్బంది,నాయకులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ఇంగ్లీష్ జూ.లెక్చరర్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు) :
మైనారిటీ గురుకుల బాలికల కళాశాల ఘనపూర్ (స్టేషన్) లో ఔట్సోర్సింగ్ పద్ధతి న జూనియర్ లెక్చరర్ - ఇంగ్లీష్, ఉద్యోగానికి, ఈనెల 30వ తేదీ సాయంత్రం 4.30 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి రవీందర్ తెలిపారు. జిల్లాలోని మైనారిటీ రెసిడెన్సియల్ బాలికల కళాశాల ఘనపూర్ (స్టేషన్) లో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ - ఇంగ్లీష్ ఉద్యోగ నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో 50 శాతం మార్కులతో పీజీ(ఇంగ్లీష్) పూర్తి చేసి, బిఎడ్ అర్హత కలిగి, 44సంవత్సరాల వయసులోపు ఉండి, బోధనలో మూడు సంవత్సరాల అనుభవం కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనగామ జిల్లాకు చెందినవారు మాత్రమే దరఖాస్తు చేసు కోవాలని విద్యార్హతలు, నియమనిబంధనలకు సంబందించిన వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయములో సంప్రదించాలన్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



కోరుట్ల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నిధులు మూడు లక్షల రూపాయలు మంజూరి కాగా ఆ యొక్క ప్రొసీడింగ్ పత్రాన్ని ముదిరాజ్ కుల సంఘ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల బీఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



గొల్లపెల్లి అక్టోబర్ 25 (ప్రజా మంటలు)
గొల్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను 44 లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మండల ప్రత్యేక అధికారి సాయి బాబా తాసిల్దార్ వరందన్, ఎంపీడీవో రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పట్టణ అధ్యక్షుడు మహేష్, మాజీ ఎంపిటిసి లంబ దానవ లక్ష్మణ్, మాజీ సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం

జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7850 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా బి. సి సంక్షేమ సంఘం, జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రాన్ని సమర్పించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మీడియా తో మాట్లాడుతూ, విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే విద్యార్థులకు మద్దతుగా మరింత ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము అన్నారు. కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజ బిసి విద్యార్థి జిల్లా నాయకుడు దండుగుల వంశీ, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం - ఎస్పీ అఖిల్ మహాజన్

### పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవల్లో భాగంగా సిరిసిల్ల పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ..

సిరిసిల్ల అక్టోబర్ 25 (ప్రజా మంటలు) :
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాలో భాగంగా జిల్లా పోలీస్, 17వ బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించిన బైక్ ర్యాలీలోజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన, 17%ష్ట్ర% బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణంలో పట్టణ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ, అంబేద్కర్, కొత్త బస్టాండ్, నేతన్న చౌరస్తా నుండి గాంధీ చౌక్ మీదుగా ఎస్పీ క్యాంపు కార్యాలయం వరకు ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని,పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనదారులు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వాళ్ళ జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం ఉందని,రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన వాహనదారులు మరణించడం జరుగుతోందని,ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, సి.ఐ లు శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు 17%ష్ట్ర% బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.











# హోటళ్లకు బాంబు బెదిరింపు.. ఉలిక్కిపడ్డ తిరుపతి

తిరుపతి (ప్రజా మంటలు):
తిరుపతిలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. స్టార్ హోటళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. లీలామహల్ సమీపంలోని మూడు ప్రైవేటు హోటళ్లు, కపిలతీర్థం, అలిపిరి సమీపంలోని హోటళ్లకు మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. నగదు ఇవ్వాలని, లేదంటే చంపుతామని, మీ హోటళ్లలో పలుచోట్ల బాంబులు పెట్టామని హెచ్చరించినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. హోటల్స్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు. బాంబు బూచీ సమాచారంతో నగర వాసులు ఉలిక్కి పడ్డారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మెయిల్ ఎవరుచేశారు, ఎక్కడి నుంచి వచ్చాయనే విషయంపై ఆరాతీస్తున్నారు. తిరుపతి విమానాశ్రయంలో స్టార్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎస్5-154 విమానానికి బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆదమ్‌లాన్‌జా 333 పేరుతో ఉన్న ఎక్స్ ఖాతా నుంచి బెదిరింపు మెసేజ్ పంపినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమై ఎయిర్?పోర్టుకు సమాచారం అందించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కానుకల రూపంలోశ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రూ.2,58,56,737 కోట్ల ఆదాయం

నంద్యాల (ప్రజా మంటలు): నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రూ.2,58,56,737 కోట్ల నగదు ఆదాయంగా లభించిందని ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 28 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో నగదుతో పాటు 379 గ్రాముల 500 మిల్లి గ్రాములు బంగారం అలానే వెండి 8 కేజీల 30 గ్రాములు లభించగా, నగదు బంగారుతో పాటు 1093 యూఏఈ దిర్హమ్స్, 21 యుఎస్ఏ డాలర్లు, 215 మలేషియా రింగిట్స్, 10 మౌరీటియస్ రూపాయలు, కెనడా డాలర్లు 20 యుకే పౌండ్సు, మాల్దీవ్స్ రుఫియాన్ 10,ఈరోస్ 102- సింగపూర్ డాలర్లు, 25 ఈ హుండీ లెక్కింపులో లభించాయని ఆలయ ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య ఆలయ ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మరి గంటల్లో పెళ్లి.. వరుడికి ఊహించని షాక్

కర్నూలు (ప్రజా మంటలు):
కర్నూలు జిల్లా పత్తికొండలో కొన్ని గంటలలో జరగవలసిన పెళ్లి ఆగిపోయింది. అనంతపురంకి చెందిన నరేంద్ర కుమార్ కుమార్తె వైష్ణవికి, కృష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామానికి చెందిన బజారి కుమారుడు విశ్వాసికి పెద్దలు పెళ్లి నిశ్చయించారు. తెల్లవారితే పెళ్లి, రాత్రి సంప్రదాయాల ప్రకారం చిన్నతంబులం,పెద్ద తాంబూలం కూడా చేశారు. అయితే అమ్మాయికి ఇష్టం లేకపోవడంతో నాలుగు గంటలకు గోపాల్ ప్లాజా కళ్యాణ మండపం నుండి వెళ్లిపోయింది. కొన్ని గంటలలో జరగాల్సిన పెళ్లి నిలిచిపోయింది. పెళ్లి నిలిచిపోవడంతో పెళ్లి కుమార్తె తండ్రి కన్నీరు మున్నీరయ్యారు. పత్తికొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు కళ్యాణ మండపం నుండి ఒక అబ్బాయితో వెళ్ళిపోతున్న దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. జరగాల్సిన పెళ్లి ఒక్కసారిగా నిలిచిపోవడంతో అటు పెళ్లికూతురు ,ఇటు పెళ్లి కుమారుడు బంధువులు నిరుత్సాహంగా ఉండిపోయారు. ఏమైనా ఉంటే పెళ్లికి ముందే చూసుకోవాలని ఇలా పెళ్లి ఆపడం మంచిపద్దతి అబ్బాయి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష

## డయేరియా అదుపులో ఉందని కలెక్టర్ల వివరణ

అమరావతి (ప్రజా మంటలు):
పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ చెప్పారు. కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు. మరోవైపు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసి నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు. కాగా.. దాచేపల్లిలో నగర పంచాయతీలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వ్యాధి తీవ్రతతో ఇప్పటికే ఇద్దరు మృతువాత పడగా, 16 మంది వాంతులు, విరేచనాలతో బాధుపడుతున్న పరిస్థితి. అయితే కలుషిత మంచి నీరు తాగడం వల్లే అతిసారం ప్రబలిందని అధికారులు నిర్ధారించారు. తాగునీటి పైపు లైన్లు మురుగు కాలువలో ఉండటం వల్ల నీరు కలుషితమై ఉండవచ్చని భావిస్తున్నారు. డయేరియాతో డిగ్రీ విద్యార్థి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (21), బండారు చిన వీరయ్య(63) మృతి చెందారు. వీరు ఇద్దరు మృతి చెందడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందజేస్తున్నారు. కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శిరి గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కాలనీలో పరిస్థితిని సమీక్షించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దాచేపల్లి పరిస్థితిపై ఆరా తీసిన విషయం తెలిసిందే. డయేరియాతో ఇద్దరు చనిపోయిన విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం.. డయేరియాకు కలుషిత నీరు కారణమా లేక.. వేరే కారణాలు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే దాచేపల్లిలో పరిస్థితిని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. బోర్లను మూసి వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలంటూ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఈరోజు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసిన నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.
దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ కాగా ఉదయం మంత్రి నారాయణ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. అలాగే ఆలయ ఈవో కేఎస్ రామారావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని , చిత్రపటాన్ని మంత్రి నారాయణకు అందించారు.



## ఒకేసారి 16 ఏనుగుల గుంపు.. హడలెత్తిపోయిన ప్రజలు

చిత్తూరు (ప్రజా మంటలు):
జిల్లాలోని పులిచెర్ల మండలం పాలెం పంచాయితీ గుట్టమీద పల్లె సమీపంలో 16 ఏనుగుల గుంపు హల్‌చేసింది. దీంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఒక్కసారి వచ్చిన ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడికి దిగాయి. మామిడి తోటల్లో ఏనుగుల గుంపు మాటు వేసింది. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు పోలీసులు అక్కడకు చేరుకుని ఏనుగుల గుంపును అడవిలోకి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. గత నెల రోజుల నుంచి కల్లూరు, పులిచెర్ల మండలాల్లో పలు గ్రామాల్లో వరుసగా పంటలపై రెండు మూడు ఏనుగులు దాడి చేస్తున్నాయి. అయితే ఈరోజు ఉదయం ఏకంగా 16 ఏనుగుల గుంపు ప్రత్యక్షం కావడంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు.



**ఒంటరి ఏనుగు యమా డేంజర్**

అయితే గుంపు ఏనుగుల కంటే ఒంటరి ఏనుగు చాలా ప్రమాదకరమైందని చెప్పుకోవచ్చు. గుంపు ఏనుగులను ఏదో రకంగా భయపెట్టిస్తే అక్కడి నుంచి వెళ్లిపోతాయి. కానీ ఒంటరి ఏనుగు వచ్చిందంటే చాలు ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరగాల్సి పరిస్థితి ఉంటుంది. గుంపు నుంచి విడిపోయిన ఒంటరి ఏనుగు చాలా ప్రమాదకరమైనది. ఇది మనుషుల అదిలింపులకు కాస్త బెదిరినా.. మళ్లీ మళ్లీ దాడికి తెగబడుతూనే ఉంటుంది. ఈ క్రమంలో గ్రామాల శివార్లలోని పొలాల్లో కాపలా ఉండే లేదా ఇతర పనులు చేసుకునే రైతులు మృత్యువాత పడుతుంటారు.

## సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం

### నేటినుంచి అందుబాటులోకి విహార యాత్ర

నాగర్‌కర్నూలు,అక్టోబర్25 (ప్రజా మంటలు):
నల్లమల అటవీ ప్రాంతం, కొండకోనల మధ్య కృష్ణా నదిలో విహారానికి రాష్ట్ర పర్యాటకశాఖ సిద్ధమైంది. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో ఒకేసారి 120 మంది ప్రయాణించేలా డబుల్ డెక్కర్ తరహాలో ఏసీ లాంచీని ఏర్పాటు చేశారు. కృష్ణా నదిలో సోమశిల నుంచి శ్రీశైలం వరకు (120 కి.మీ) 7 గంటలపాటు లాంచీ ప్రయాణం ఉంటుంది. ఈ లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600 టికెట్ ధర నిర్ణయించినట్లు సోమశిల లాంచీ ఇన్‌ఛార్జి శివకృష్ణ తెలిపారు.



# రైతులను దెబ్బతీసిన అకాల వర్షం

## ధాన్యం సేకరణ సత్వరం చేపట్టాలి

అనంతపురం,అక్టోబర్25 (ప్రజా మంటలు):
అకాల వర్షాలతో అన్నదాత నిండా మునిగిపోయాడు. చేతికి అందివచ్చిన పంట నీటిపాలైంది. ఆరుకాలం కష్టించిన రైతులకు కన్నీళ్లే మిగిలాయి. పలు మండలాల్లో పంట నష్టపోయినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. జిల్లాలో అకాల వర్షంతో వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. కళ్లాల్లో ఆరబెట్టిన పంట పూర్తిగా తడిసిపోయింది. మొక్కజొన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ముందస్తుగా రబీలో శనగ పంటను సాగు చేయగా అది కూడా వర్షం ధాటికి దెబ్బతింది. మిరప, ఉల్లి, అరటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇకపోతే అనంతపురం జిల్లాను భారీ వరదలు ముంచెత్తాయి. గత పదేళ్లలో ఎన్నడూ లేనంత వరదలు వచ్చాయి. వర్షం.. జిల్లాను అతలాకుతలం చేసింది. జిల్లాలో ఉన్న పిల్ల కాలువ దగ్గర నుంచి వాగులు, వంకలు.. పొంగిపొర్లాయి. భూగర్భజలాలు పెరిగాయి. రోడ్లు డ్యామేజ్ అయ్యాయి. పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పుడిప్పుడే జిల్లాలో సాధారణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో చుక్క నీటి కోసం అల్లాడిపోయిన ప్రాంతాల్లో భారీ నీటి ప్రవాహాలు కనిపిస్తున్నాయి. నీటి ప్రవాహాల్లో పెద్ద ఎత్తున చేపలు కనిపిస్తుండటంతో జనం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. జిల్లాలో అనుకోకుండా వచ్చిన వరదలపై సకాలంలో స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించాగలిగామని కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ తెలియజేశారు. పండమేరు పొంగిపొర్లు అనంతపురం శివారు ప్రాంతాలు జలమయం అయ్యాయన్నారు.
జిల్లాలో 456.92 హెక్టార్లలో వ్యవసాయ పంటలు నష్టమై రూ.2.66 కోట్లు, ఉద్యాన పంటలకు సంబంధించి 68.20 హెక్టార్లలో రూ.73.19 విలువజేసే నష్టం జరిగిందన్నారు. నష్టం అంచన వేసి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి నష్టపరిహారాన్ని అంచనా వేయడంలో నియమ నిబంధనలు పాటించాల్సి ఉందని, ఆ మేరకు అధికారులు నష్ట నివేదికలు అందించిన తర్వాత వారికి కూడా నష్టపరిహారం అందజేస్తామన్నారు. భైరవానితిప్ప ప్రాజెక్టు నుంచి 800 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోందన్నారు. చాగల్లు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. చిత్రావతి రిజర్వాయర్‌కు ఇంకా వరద నీరు రాలేదని, అయితే రిజర్వాయర్ నీటితో నిండిందన్నారు. హగరి, పెన్నా, చిత్రావతి, పండమేరు వంక పరివాహక ప్రాంతాల్లో ఇంకా వర్షం కురిస్తే నీరు పారుతుందని, ఈ విషయమై జిల్లాలో ప్రజలందరినీ అప్రమత్తం చేశామన్నారు. వర్షం వల్ల ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రం సిద్ధంగా ఉందన్నారు.

## అప్పల బాధతో టెక్కీ ఆత్మహత్య

హైదరాబాద్ (ప్రజా మంటలు):
అప్పుల బాధతో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం కోకాపేటలో చోటుచేసుకుంది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తణుకు పట్టణానికి చెందిన నాగ ప్రభాకర్ (27) గచ్చిబౌలిలోని హాస్టల్‌లో ఉంటూ కోకాపేటలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా అప్పుల్లో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో కోకాపేటలోని విరూపాక్ష మెన్స్ హాస్టల్ 7వ అంతస్తు పైనుంచి కిందికి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. నాగ ప్రభాకర్ కోకాపేటలోని ఈ హాస్టల్ భవనానికి ఎందుకు వచ్చాడో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. సికింద్రాబాద్‌లో ఉంటున్న సోదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉచిత సిలిండర్‌కు 29 నుంచి బుకింగ్స్

## పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి, అక్టోబర్ 25 (ప్రజా మంటలు):
ఏపీ ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రకటించిన ఉచిత సిలిండర్ పథకానికి ఈనెల 29 నుంచి బుకింగ్స్ చేసుకోవచ్చని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఈనెల 30న సీఎం చేతుల మీదుగా తొలి సిలిండర్‌ఇప్పిస్తామని పేర్కొన్నారు. గ్యాస్ కనెక్షన్‌కు అర్హత కలిగిన ఎల్పీజీ కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉండాలని సూచించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు వారి ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుందని , పథకం అందకపోతే టోల్‌ఫ్రీ నెంబర్ 1967 ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈరోజే దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఇస్తామని వివరించారు. అక్టోబర్ 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్‌ను బుక్ చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ కంపెనీలకు రూ. 894 కోట్లను సీఎం చేతుల మీదుగా అందించబోతున్నామని వెల్లడించారు. రెండో సిలిండర్ ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు , ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడో సిలిండర్ కోసం బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని, వాటి డిజైనింగ్ జరుగుతుందని తెలిపారు. కోటి 55 లక్షల కనెక్షన్‌లకు గ్యాస్ సిలిండర్‌లు పంపిణీ చేస్తున్నామని, వీటిలో కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కేవలం 9 లక్షల 65 వేల సిలిండర్లు వస్తున్నాయని తెలిపారు.



## తిరుమలను దర్శించుకున్న రామ్మోహన్‌నాయుడు

అమరావతి,అక్టోబర్25 (ప్రజా మంటలు):
కేంద్ర పౌరవిమానాయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు శుక్రవారం తిరుమలను దర్శించుకున్నారు. తెల్లవారుజామున వీఐపీ దర్శన సమయంలో సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కేంద్ర మంత్రి రాక సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయం బయట మీడియాతో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గడిచిన నాలుగు నెలల్లో తిరుమల ను ప్రక్షాళన చేశామని, తిరుమలకు వచ్చే భక్తులు నేడు చాలా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం సమన్వయంతో రాష్ట్రం గాడిలో పడిందని అన్నారు. ఏపీని అభివృద్ధి చేసే దిశగా ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు.
**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 9 కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 61,004 మంది భక్తులు దర్శించుకోగా 20,173 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.48 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.



# జగన్ ఏదైనా చేయించగలడు

## ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

అమరావతి,అక్టోబర్25 (ప్రజా మంటలు):
వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదా రోజురోజుకూ ముదురుతుంది. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, అతడి చెల్లెలు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య ఆస్తుల పంపకంపై బహిరంగ యుద్ధం జరుగుతుంది. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు వాస్తవాలను గ్రహించాలంటూ మూడు పేజీల లేఖను శుక్రవారం విడుదల చేశారు. జగన్ ఏదైనా నమ్మించగలడంటూ లేఖను ప్రారంభించిన ఆమె వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బతికున్న కాలం నుంచి నేటి వరకు జరిగిన ఆస్తుల విషయంలో జరిగిన అంశాలను ఆమె ప్రస్తావించారు. రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలేనని, వాటికి జగన్‌మోహన్ రెడ్డి సొంతం కాదని, ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమేనని స్పష్టం చేశారు.



# ఒడిషాలో తీరం దాటిన దానా తుఫాన్

**తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు**

**గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు**

**తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు**



**విశాఖపట్టణం,అక్టోబర్ 25 (ప్రజా మంటలు):**
వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు. కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్ట్రాల్లో మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా– హబలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాళ్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాటాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ ప్రక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం పశ్చిమ వాయవ్యంగా పయనించి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడింది. తరువాత వాయవ్యం గా గంటకు 12 కి.మీ. వేగంతో ప్రయాణిస్తూ రాత్రి 10 గంటలకు ఒడిసాలోని పారాదీప్‌కు 420 కి.మీ, ధామ్రాకు 450 కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 500 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీనికి ఒమన్ దేశం సూచించిన 'దానా' అని పేరు పెట్టారు. తుఫాను వాయవ్యంగా పయనించే క్రమంలో తీవ్ర తుఫాన్‌గా బలపడి ఈరోజు ఉదయానికి వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో తీవ్ర తుఫాన్ ఒడిసాలో తీరం దాటిన నేపథ్యంలో ఏపీకి ప్రత్యేకించి ఉత్తరాంధ్రకు ముప్పు తప్పింది. తీరం దాటే సమయంలో ఉత్తరాంధ్రలో పలుచోట్ల చెదురుమదురు వర్షాలు మాత్రమే కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున ఈనెల 26 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం ఓడరేవులలో రెండో నంబరు హెచ్చరిక ఎగురవేశారు. కళింగపట్నం, భీమునిపట్నం ఓడరేవులకు సమాచారం అందించారు.

## ఈ రెండు ఉంటే.. ఉచిత గ్యాస్ సిలిండరు



**అమరావతి (ప్రజా మంటలు):**
ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్. ప్రభుత్వం దీపావళి ధమాకా వార్త చెప్పింది. ఈ నెల 29 నుంచి ఉచిత గ్యాస్ పథకం బుకింగ్స్ ప్రారంభమవుతందన్నారు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్. ఈనెల 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని అన్నారు. గ్యాస్ కనెక్షన్ ఉండి తెల్ల రేషన్ కార్డు, ఆధార్ ఉన్నవాళ్లు ఈ పథకానికి అర్హులని అన్నారు. అర్హత ఉన్న ప్రతీ కుటుంబం అక్టోబర్ 31 నుంచి మార్చ్ 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని చెప్పారు. గ్యాస్ సిలిండర్ అందిన వెంటనే మీరు డబ్బు చెల్లిస్తే 48 గంటల్లో ప్రభుత్వం తిరిగి డీబీటీ ద్వారా నగదు వెనక్కి ఇచ్చేస్తుందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే 1967 కు కాల్ చేసి సేవలు పొందొచ్చని మంత్రి చెప్పారు. వీలైనంత ఎక్కువ మందికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని.. ప్రస్తుతం 1.47 కోట్లు వైట్ రేషన్ కార్డ్స్ ఉన్నట్లు వెల్లడించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఉస్తామని కూటమి హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు ఆ పథకాన్ని అమలుచేస్తూ చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ దీపావళి నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. అర్హులైన వారందరికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుంది. ఈ పథకానికి ఏడాదికి 2వేల 684 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## 'నవ్విపోదురుగాక.. నాకేటి' అన్నట్లుంది మాజీ మంత్రి ఉషశ్రీ తీరు



**హిందూపురం (ప్రజా మంటలు):**
'నవ్విపోదురుగాక.. నాకేటి' అన్నట్లుంది మాజీ మంత్రి. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ తీరు. వైసీపీ అధికారం కోల్పోయి, కూటమి ప్రభుత్వం కొలువుదీరి నెలలు గడుస్తున్నా. ఆమె ఇంకా మంత్రి అనే భ్రమల్లోనే ఉన్నారన్న విమర్శలు వెల్లువెతుతున్నాయి. ప్రతి చిన్న విషయానికీ, సొంత పార్టీ నాయకులదే తప్పు ఉన్నా.. హడావుడి చేస్తున్నారు. పోలీసు స్టేషన్‌లోనే రెచ్చిపోతున్నారు. పోలీసు అధికారులపై చిందులేస్తున్నారు. హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆదేశాలిస్తున్నారు. అవసరమైతే పోలీసులకే సెక్షన్లు చెబుతున్నారు. ఆమె తీరుపట్ల పోలీసులు, ప్రజలే కాదు. సొంత పార్టీ నాయకులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. 'ఉద్యోగులు మేం చెప్పింది చేయాలి. మేం అక్రమాలు చేస్తున్నా చూస్తూ ఉండాలి. మేం దౌర్జన్యం చేసినా స్పందించకూడదు. మేం తిట్టినా పడుండాలి. కాదంటే దాడులకు దిగుతాం, దౌర్జన్యాలు చేస్తాం.' రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులపై గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రవర్తించిన తీరు ఇది. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలవుతున్నా ఇప్పటికీ కొంతమంది వైసీపీ నాయకులు.. ఇంకా వారే అధికారంలో ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇది వారి పార్టీ ఉనికి కోసమా.. గత ఐదేళ్లలో ప్రవర్తించిన తీరు మార్చుకోలేకపోతున్నారో అర్థంకాని పరిస్థితి. వైసీపీ నాయకులు గతంలో పోలీసులపైనే ఎదురుకేసులు పెట్టారు. పోలీసులను చూసి నేరగాళ్లు భయపడతారు. రాష్ట్రంలో గత వైసీపీ హయాంలో అందుకు విరుద్ధంగా పరిస్థితులు ఉండేవి. వైసీపీ నాయకుల అరాచకాలు చూసి పోలీసులే భయపడ్డారు. ఆ పార్టీ నాయకులు చేసిన వికృతచేష్టలు అన్నీ ఇన్నీ కావు. కూటమి ప్రభుత్వం కొలువుదీరినా పోలీసులను ఆదే తీరులో చెదిరించేలా వైసీపీకి చెందిన జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ వ్యవహరిస్తున్నారని పోలీసులే చెప్పుకోవడం గమనార్హం. ఆమె వైసీపీ జిల్లా అధ్యక్షురాలిగా ఎంపికైన అనంతరం ఉనికి చాటుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడ, ఎలాంటి ఘటన జరిగినా ఆమె అక్కడికి చేరుకుని, వాస్తవాలను పర్చనబెట్టి పోలీసులను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఆమె తీరుపై పోలీసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**ఉష తీరుకు నిదర్శనాలు కొన్ని..**

హిందూపురం పట్టణ పరిధిలోని కొల్లకుంటలో సెప్టెంబరు 10న వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరుపార్టీల వారికి గాయాలయ్యాయి. వైసీపీ నాయకులు చాకచక్యంగా టీడీపీ వారు దాడిచేసిన వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వైసీపీ నాయకులు దాడిచేసి, రెచ్చగొట్టిన వీడియోలు లేవు. ఆ మరుసటి రోజే.. ఉషశ్రీ హిందూపురానికి చేరుకుని, ఆస్పత్రిలో వైసీపీ నాయకులను పరామర్శించారు. అక్కడి నుంచి అంబేద్కర్ సర్కిల్ చేరుకుని హల్ చల్ చేశారు. కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పినా.. ఆమె వినకుండా దురుసుగా వ్యవహరించారు. తాను ఎవరినో తెలుసుకోవాలంటూ హెచ్చరించారు. పోలీసులు మాత్రం సంయమనం పాటించారు. దీంతో ఆమె మరింత రెచ్చిపోయి మాట్లాడారు. పోలీసులకే సెక్షన్లు చెప్పారు. దీంతో పోలీసులే ఒకింత అసహనానికి లోనయ్యారు. ఇటీవల చిలముత్తూరు మండలంలో సామూహిక అత్యాచార బాధితురాలిని పరామర్శించేందుకు వచ్చిన ఆమె.. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద కాసేపు హంగామా చేశారు. తమనే లోపలకు పంపరా అంటూ పోలీసులపై చిర్రు బుర్రులాడారు. ఈ సందర్భంగా ఆమె వ్యవహరించిన తీరు బాగాలేదంటూ పోలీసులే పెదవి విరిచారు.



## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

**ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా**

**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):**
భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మా÷–తరమే పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.



## నౌక ఢీకొనడంతో కూలిన బాల్టిమోర్ వంతెన


**రూ.840 కోట్లు చెల్లించేందుకు అంగీకారం**

**న్యూయార్క్,అక్టోబర్ 25 (ప్రజా మంటలు):**
అమెరికాలోని బాల్టిమోర్‌లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలిపోయింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కార్గోషిప్‌కు చెందిన యజమానితో రూ.840 కోట్ల నష్టపరిహారం చెల్లింపునకు ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. 'ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతో పాటు భారీ నష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. మేము ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాం. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ.840 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పునర్నిర్మాణానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. ఇది మేరీల్యాండ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కార్మికుల కుటుంబాలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలు కొనసాగుతున్నట్లు తెలిపింది. నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం.. మార్చి 25న అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ఆ సమయంలో నౌకలో భారత సిబ్బంది సైతం ఉన్నారు. అయితే, ప్రమాదానికి ముందే వారు అధికారులను అప్రమత్తం చేయడంతో వంతెనపై రాకపోకలను నిలిపివేయ గలిగారు. దీంతో భారీస్థాయి ప్రాణనష్టం తప్పిందని అప్పట్లో అధికారులు వెల్లడించారు.

## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నకలు

- **కమలా గెలిస్తే చైనా ఆడేసుకుంటుందన్న ట్రంప్**





**వాషింగ్టన్,అక్టోబర్25 (ప్రజా మంటలు):**
అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధ్యక్ష అభ్యర్థుల ప్రచారం మరింత జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకోవడం కోసం హామీలతో పాటు పరస్పర విమర్శలతో ప్రచారం అంతకంతకూ వేడెక్కుతోంది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షురాలు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పై రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారని అంటూ వ్యాఖ్యానించారు. ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి చర్చలు కూడా అలాగే ఉంటాయని అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారిమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో ట్రంప్, హారిస్ మధ్య ఉత్కంఠ పోరు ఉండనున్నట్లు పోల్ సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఈ సర్వేల్లో మొన్నటివరకు హారిస్ ఆధిక్యంలో ఉండగా.. తాజాగా ట్రంప్ కాస్త ముందంజలోకి వచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన సర్వేలో ట్రంప్‌నకు 47శాతం మద్దతు రాగా.. హారిస్‌కు 45శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక, సీఎన్‌బీసీ ఆల్ అమెరికన్ ఎకనమిక్ సర్వేలోనూ ట్రంప్ .. హారిస్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com